# ఏలినాటి శని ప్రభావం - రాశులు

ఈ సంవత్సరం సింహరాశివార్కి ఏలినాటి శని జరుగుచున్నప్పటికి గత కాలంలో ఏర్పడిన కష్ట, నష్టములు క్రమేపి తొలగి, లాభదాయక పరిస్థితి ఏర్పడును.

కాని కన్యరాశి వార్కి ఏలినాటి శని ప్రభావం అధికంగా కొనసాగును. ఈ శని ప్రభావం కల్గిన కన్యరాశి వారు నిత్యం 'శని' మంత్రాన్ని రోజుకి 21సార్లు జపించి, శనివారములు చేసిన యెడల మంచిది. వారివారి వ్యపారాదుల కార్యములను వారివారి జీవిత భాగస్వామి హస్తం లేదా వారి పేరుపైన ఉంచిన యెడల అదిక సమస్యలు జరగవు. మరియు వీలునిబట్టి తరచూ పుణ్యక్షేత్ర సందర్శన చేయడం మంచిది. సొంత నిర్ణయాలు ప్రక్కన పెట్టి జాగ్రత్తగా సలహాలు తీసుకొని వ్యవహరించడం మంచిది.

తులారాశి వార్కి ఈ సంవత్సరం అనగా సెప్టెంబర్ 2010 నుండి ఏడున్నర సంవత్సరాలు ఏలినాటి శని ప్రారంభమైనది. ఇది ఆ రాశివార్కి ప్రధమ పాదం అవ్వడం వలన అంతగా భయపడవనవసరం లేదు.

ఈ శని మీనరాశిని సప్తమ దృష్టితో చూడడం వలన 2010 ప్రారంభంలో ఈ మీనరాశి వార్కి అంత మంచిది కాదు. ఆ రాశివారు పుణ్యక్షేత్ర సందర్శన చేయడం మంచిది.

మిధునరాశి వార్కి అర్ధ అష్టమ శని జరుగుచున్నది. కుంభరాశి వార్కి అష్టమ శని జరుగుచున్నందున ఈ రెండు రాశులవార్లు పుణ్యక్షేత్ర సందర్శన చేసుకోవడం నిత్య దైవ స్మరణ శుభం.

## రవి గ్రహ దోష ఫలితాలు

ఈ సంవత్సరం పదవ నెల ప్రారంభం నుండి రవి గ్రహం డిసెంబర్ నెల వరకూ నీచ పడి పూర్తి భలరహితంగా ఉండును. ఈ కాంలో చేయుపనులు పూర్తి విజయం పొందలేవు.

రవిభలం లేని ఘడియలులో ప్రారంభించబడిన పనులు ముఖ్యంగా వ్యాపారాదులు, నూతన గృహ ప్రవేశాదులు పూర్తి విజయఫలితాలను కలిగించవు.

సింహ లగ్నమువారు, సింహరాశివార్లు 10,11,12 అంగ్ల నెలలు తగు జాగ్రత్త వహించేది. నిత్యం సూర్య నమస్కారములు చేయుట మంచిది. ఈ మూడు నెలలలో వాహనం, ఆకస్మిక ప్రమాద సూచన.

మేషరాశివారు వారివారి సంతానం విషయంలో సమస్యలు పొందుదురు. వృషభరాశివారు గృహ సమస్యలు ఎదుర్కొందురు. మిధునరాశివారు సోదరుల సమస్యలుఎదుర్కొందురు. కర్కాటక రాశివారు ధన సమస్యలు ఎదుర్కొందురు. సింహరాశివారు కష్ట, నష్టములు పొందురు. వృశ్చిరకాశి వారు వ్యపార, ఉద్యోగ, వ్యవహారాదులలో అపజయం పొందుదురు. ధనస్సు లగ్నం వారు పిత్రు సంబంధమైన సమస్యలు పొందుదురు. మకర రాశివారు ఆరోగ్య సమస్యలు పొందుదురు. కుంభరాశివారు జీవిత భాగస్వామితో సమస్యలు పొందుదురు. మీనరాశివారు ఆరోగ్య సమస్యలు పొందుదురు.

ఈ మూడు మాసములలోభారతదేశంలో ఆకస్మిక సమస్యలు. సగటున ఆర్ధికవృద్ధి రేటు మందగించును. గొప్ప వార్లకు మంచిది కాదు. ఆర్ధిక మాంద్యం సమస్య మళ్లీ తలెత్తును.. ఆకస్మిక ఉత్పాదకాలు, తుపానులు సమస్యలు ఏర్పడును. సూచన.

## అమెరికా ఆర్ధిక వ్యవస్థ

అమెరికాదేశంలో ఆర్ధిక సమస్యలు, ఆర్ధిక మాంద్య సమస్యలు తొలగి తిరిగి నూతన ఉద్యోగ అవకాశములు అధికంగా ఏర్పడును. ఈ సంవత్సరం ప్రారంభం నుండి అమెరికా ఆర్ధిక వ్యవస్థలో మంచి పురోగతి ఏర్పడును. అమెరికా దేశం మరలా తన పూర్వవైభవాన్ని సంతరించుకొనును. అమెరికా దేశంలో ఉద్యోగాలు ఆశించు భారతీయుల కోరికలు నెరవేరును భారత దేశంలో విదేశీ మారక నిల్వలు అమెరికాదేశం వలన అధికంగా వృద్ధి జరుగును. భారత సంతతి అమెరికా దేశ ఆర్ధిక, ఉద్యోగాదులలో కీలక పాత్ర వహించెదరు.

కంప్యూటర్, సేవా రంగంలో భారతదేశం ప్రపంచ అగ్రగామిగా సుస్థిర స్థానం సంపాదించును. తను గత కాలం నుండి శత్రువులతో పోరాడుతున్న అమెరికా ఈ సంవత్సరంలో విజయం పొందును. సెప్టెంబర్, అక్టోబర్, డిజెంబర్‌లలో అమెరికాలో హింసాత్మక సంఘటనలు జరుగు సూచన కలదు. ఈ మూడు మాసములు అమెరికా వాతావరణంలో పెనుమార్పులు, ఆకస్మిక సంఘటనలు జరుగును.

ఈ సంవత్సరం అమెరికా ఆర్ధిక వ్యవస్థ వృద్ధి కారణంగా నూతన ఉద్యోగ అవకాశములు అధికంగా ఏర్పడును. భారతదేశం అమెరికా దేశాల మధ్య మైత్రి సంబంధాలు మంచి పురోగతిని సాధించును. అటు చైనా, యిటు భారత్ దేశముల మధ్య పారిశ్రామిక రంగంలో పోటీ ఏర్పడును. ఆసియా ఖండంలో ఈరెండు దేశాలు ఆర్ధిక దిగ్గజాలు అగును.